## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల ఆదివారం 24 నవంబర్ 2024 పేజీలు :6 వెల : 5.00


## 11నెలల్లో 53వేల ఉద్యోగాలు భర్తీ..

# విద్యాశాఖలో అత్యధికం




11 నెలల్లో 53 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఇందులో విద్యా శాఖ టాప్?లో ఉందని వెల్లడిం చింది. గురుకులాల్లో, స్కూళ్లలో టీచింగ్? స్టాఫ్? పోస్టులు 18,310 భర్తీ చేశామని వివరించింది. విద్యా శాఖ తర్వాతి స్థానంలో పోలీసు శాఖ ఉన్నది. కానిస్టేబుల్స్, ఎస్ఐ ఇతరత్రా అన్ని పోస్టులు కలిపితే పోలీస్? శాఖలో 16,067 ఉద్యోగాలు భర్తీ చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది.మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో 7,094 మంది స్టాఫ్ నర్స్ ల నియామకాలు పూర్తి చేసినట్లు వివరించింది. ఇందులో 6,956 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చింది. ఇటీవలే 1,284 ల్యాబ్ టెక్నీషియన్, 2,050 నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్స్) పోస్టులు, 633 ఫార్మసిస్ట్ (గ్రేడ్ 2) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ అయ్యాయి.మొత్తం 5,378 పోస్టుల నియామకాలు వివిధ దశల్లో ఉన్నట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రద్దయినవి.. వాయిదా పడ్డవి.. పెండింగ్?లో పెట్టిన ఫలితాలన్నింటినీ ఈ 11 నెలల కాలంలోనే రిలీజ్? చేశామని వివరించింది.బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలో ఒక్కసారి డీఎస్సీ వేసి 7,857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే... కేవలం పది నెలల వ్యవధిలోనే 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ -2024 నిర్వహించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.జులైలో పరీక్షలు నిర్వహించి, రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను ప్రకటించామని తెలిపింది. వీరిలో 10,006 మంది ఉద్యోగాల్లో చేరారు. రెసిడెన్షియల్ సొసైటీల పరిధిలో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులన్నీ కలిపి.. కొత్త ప్రభుత్వం 8,304 మందికి నియామక పత్రాలను అందించింది. గత ప్రభుత్వ హయాంలో పేపర్ లీకేజీలతో గందరగోళంగా మారిన గ్రూప్ 1 పరీక్షను రద్దు చేసి.. 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చామని.. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించామని ప్రభుత్వం వివరించింది. షెడ్యూల్? ప్రకారం నవంబర్?లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది.టీజీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఈ ఏడాదిలో 3,393 ఉద్యోగ నియామకాలు చేపట్టిందని ప్రభుత్వం పేర్కొంది. ఇరిగేషన్ విభాగంలో 687 మంది ఏఈఈలకు, రవాణా శాఖ పరిధిలో 96 మంది ఏఎంవీఐలకు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నియామక పత్రాలు అందించారని గుర్తు చేసింది.గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన గ్రూప్ 4 తుది ఫలితాలను కూడా టీజీపీఎస్సీ వెల్లడించిందని తెలిపింది. ఇందులో ఎంపికైన 8,143 మంది అభ్యర్థులకు ప్రజా ప్రభుత్వం తొలి ఏడాది విజయోత్సవాల సందర్భంగా నియామక పత్రాలు అందించనుంది.

## మహారాష్ట్ర ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ప్రభంజనం..




మహారాష్ట్రలో మహాయుతి కూటమి విజయం వైపు పరుగులు పెడుతోంది. మహారాష్ట్ర ఎన్నికల్లో 230కి పైగా స్థానాల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులు ఆధిక్యంలో ఉన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, సినీ హీరో పవన్ కల్యాణ్ మరోసారి సంచలనంగా మారారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ 100 శాతం స్ట్రయిక్ రేట్ నమోదు చేసిన సంగతి తెలిసిందే. 21 నియోజకవర్గాల్లో నిలబడిన ప్రతి ఎమ్మెల్యే.. ప్రత్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించి గెలిచారు. దీంతో దేశంలోనే 100 శాతం స్ట్రయిక్ రేట్ నమోదు చేసిన పార్టీగా జనసేన నిలిచింది.తాజాగా మహారాష్ట్ర ఎన్నికల్లోనూ అదే సీన్ కనిపించింది. మహారాష్ట్ర ఎన్నికల్లో భాగంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రచారం చేసిన ప్రతి చోటా ఎన్డీయే అభ్యర్థులు విజయ ఢంకా మోగించారు. బల్లార్పూర్, చంద్రాపూర్, పుణె కంటోన్మెంట్, హడ్సర్పూర్, కస్బాపేట్, డెగ్లూర్, లాతూర్, షోలాపూర్ నియోజకవర్గాల్లో మహాయుతి అభ్యర్థులను గెలిపించాలంటూ పవన్ కల్యాణ్ ప్రచారం చేశారు. పవన్ బహిరంగ సభలు, రోడ్ షోలకు మహారాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పవన్ వెళ్లిన ప్రతి చోటా ఇసుక వేస్తే రాలనంతా జనం హాజరయ్యారు. దీంతో స్థానిక నేతలు, ప్రత్యర్థులు పవన్ క్రేజ్ చూసి షాకయ్యారు.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారంతో మహాయుతి నేతల విజయం తథ్యమని పలువురు రాజకీయ విశ్లేషకులు అప్పుడే భావించారు. అనుకున్నట్లుగా ఆయా నియోజకవర్గాల్లో ఎన్డీయే అభ్యర్థుల గెలుపు దాదాపు ఖాయమైంది. దీంతో పవన్ మరోసారి 100 శాతం రిజల్ట్ మార్క్ చూపించారని విశ్లేషకులు చెబుతున్నారు. మహారాష్ట్రలో పవన్ స్టార్.. "పవర్" చూపించారని, ఆయన "పంజా" విసిరి ప్రత్యర్థులను చిత్తు చేశారంటూ జనసేన శ్రేణులు, పవన్ అభిమానులు సోషల్ మీడియాలో తెగ పోస్టులు పెడుతున్నారు. పవన్ రేంజ్ అంటే ఇదేనంటూ తెగ సంబర పడిపోతున్నారు. కాగా, మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కేవలం 50 స్థానాలకే పరిమితం అయ్యింది.

## ఫ్రీ బస్ జర్నీతో నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల్లోకి

# మంత్రి పొన్నం ప్రభాకర్




మహిళలకు ఫ్రీ బస్ జర్నీతో నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల బాట పట్టిందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. హైదరాబాద్ లోని రవాణా శాఖ ప్రధాన కార్యాలయంలో టీజీఎస్ఆర్టీసీ పనితీరుపై మంత్రి పొన్నం రివ్యూ చేశారు.ఈ సమావేశంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, కొత్త బస్సుల కొనుగోలు, లాజిస్టిక్స్, ఆర్థిక పరమైన అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొన్నం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఆర్టీసీ సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఈ పథకంలో భాగంగా నవంబర్ 20 వరకు 111 కోట్ల జీరో టికెట్లను సంస్థ జారీ చేసిందని.. ఫలితంగా రూ.3747 కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని తెలిపారు. మహాలక్ష్మి పథకం వల్ల గతంలో నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల్లోకి వెళ్లిందన్నారు మంత్రి పొన్నం. ఆర్టీసీకి ఇది శుభసూచకమన్నారు. ఈ పథకం అమలుకు ముందు 69 శాతంగా ఆక్యుపెన్సీ రేషియో(ఓఆర్).. ప్రస్తుతం 94 శాతానికి పెరిగిందని గుర్తు చేశారు. మొత్తం ప్రయాణికుల్లో 65.56 శాతం మహిళలే ఉంటున్నారని వివరించారు. ఈ పథకాన్ని వినియోగించుకుంటోన్న మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతోందని, రద్దీకి అనుగుణంగా కొత్త బస్సుల కొనుగోలుకు ప్రణాళికను రూపొందించుకోవాలని ఆర్టీసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 1389 కొత్త బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేసిందని తెలిపారు మంత్రి పొన్నం. మొదటి విడతలో మహబూబ్నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లోని మహిళా స్వయం సహాయక బృందాలకు అద్దె బస్సులను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మరణించిన, మెడికల్ అన్ఫిట్ అయిన సిబ్బంది జీవిత భాగస్వాములకు, పిల్లలకు ఇచ్చే కారుణ్య ఉద్యోగాల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.







మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## కస్టమ్స్ డిపార్ట్మెంట్ పేరుతో

### రూ. 21 లక్షలు దోచుకున్న సైబర్ మోసగాడు అరెస్ట్





కస్టమ్స్ డిపార్ట్మెంట్ పేరుతో కరీంనగర్ కు చెందిన ఓ మహిళ నుంచి రూ.21.8 లక్షల దోచుకున్న సైబర్ నేరస్తుడిని అదుపులోకి తీసుకున్నారు కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీసులు.ఇందిరాగాంధీ ఎయిర్పోర్టుకు మీ పేరు మీద వచ్చిన పార్సిల్లో చాలా రకాల బ్యాంక్ ఎటిఎం కార్డ్స్ , డ్రగ్స్ పాస్పోర్ట్స్ దొరికాయంటూ బాధితురాలకు ఫోన్ చేసి బెదిరించారు సైబర్ నేరగాళ్లు. వెంటనే ఢిల్లీ పోలీసులతో మాట్లాడాలంటూ కాన్ఫరెన్స్ కాల్ లో వేరే వ్యక్తులతో మాట్లాడించి.. బాధితురాలిని భయపెట్టి ఆమె నుండి రెండు విడతలుగా రూ. 21 లక్షల 80వేల రూపాయలు దోచుకున్నారు కేటుగాళ్ళు. మోసపోయానని గుర్తించిన బాధితురాలు సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు నేరస్తుడు ఒరిస్సా రాష్ట్రానికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్లలో డబ్బులను ట్రాన్స్ఫర్ అయినట్లు గుర్తించారు. దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు ఒరిస్సాలోని భువనేశ్వర్ జిల్లాలో తలదాచుకున్న సదాన్ను శేఖర్ మహంతిని అదుపులోకి తీసుకొని.. కరీంనగర్ కు తీసుకొచ్చి రిమాండ్ కు తరలించారు.

# ఫీల్డ్ అసిస్టెంట్స్ అధ్యక్షుడిగా అబ్బాస్ అలి



**జహీరాబాద్, నవంబర్ 23 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల ఫీల్డ్ అసిస్టెంట్స్ అధ్యక్షులుగా బసంత్ పూర్ అబ్బాస్ అలీ ఎన్నికయ్యారు. న్యాల్కల్ మండల పరిషత్ సమావేశ మందిరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల క్షేత్ర స్థాయి అధికారులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఎఫ్ఏ యూనియన్ నాయకుల పర్యవేక్షణలో సంఘం మండల అధ్యక్షుడిగా బసంతపూర్ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసస్టెంట్ అబ్బాస్ అలి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజశేఖర్, ఏపీఓ రంగారావు, యునియన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్బాస్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**జహీరాబాద్, నవంబర్ 23 (మన వార్త):** జహీరాబాద్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు 3 లక్షల 90 వేల రూపాయల విలువగల చెక్కులను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణతో కలిసి ఎమ్మెల్యే మాణిక్ రావు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు యాకూబ్, బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు హిరు రాథోడ్, సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ రాథోడ్, నాయకులు అబ్రహం, ప్రేమ్, జగన్నాథం, సయీద్, పెంటారెడ్డి, కిష్టయ్య, స్వామిదాస్, మోహన్, దత్తు, నవీన్, రాజు అలిగి,తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం..



**వేములవాడ, నవంబర్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామిని శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, సభ్యులు దర్శించుకున్నారు. దర్శనమనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించగా, ఆలయ సూపరిండెంట్ వరి నరసయ్య స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి లడ్డు ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించి రైతాంగానికి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలపై అవగాహన కల్పించడమే కాక, మద్దతు ధర తదితర విషయాలపై శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని వారన్నారు. పాలకవర్గ ఏర్పాటుకు సహకరించిన ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు దేవేందర్, సిబ్బంది ఉన్నారు.

# బిజెపి నాయకుల సంబరాలు..



**జమ్మికుంట, నవంబర్ 23( మన వార్త):** బిజెపి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరాం శ్యామ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.మహారాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిందని రాబోవు రోజుల్లో దేశమంతా బిజెపి విజయ దుందుభి మోగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చాఅధ్యక్షుడు దొంతరవిన రమేష్ యాదవ్, కైలాసకోటి గణేష్,నరిగే రాజేందర్ ,నిమ్మల శంకర్ ,కూర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయసంకల్ప మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ..



**జమ్మికుంట, నవంబర్ 23( మన వార్త):** ఈ నెల 27,28 వ తేదీల్లో తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం విజయసంకాల్ప మహా పాదయాత్ర పోస్టర్ ను హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారుల కృషి మరువలేనిదని గుర్తు చేశారు.గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులను వాడుకొని వదిలేశారని అన్నారు. కానీ తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో ఉద్యమకారులను గుర్తించి 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించడం జరిగిందని అన్నారు.తెలంగాణలో సబ్బండ వర్గాల సంక్షేమం కోసమే తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, నియోజక వర్గం అధ్యక్షులు ఊకంటి మల్లాచారి, రావుల రాజ బాబు, ఆరె రమేష్ రెడ్డి, వినయ్, శ్రీకాంత్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాదేపల్లి మార్కెట్ కమిటీ స్థాయిని పెంచండి



**- స్పెషల్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్ గా చేయండి..**
**- సిబ్బంది సౌకర్యాలు పెంచండి..**
**- ప్రభుత్వానికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వినతి..**

జడ్చర్ల, నవంబర్ 23: బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థాయిని స్పెషల్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్ కు పెంచాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. మార్కెట్ కమిటీ స్థాయిని పెంచడం తో పాటుగా అందుకు తదనుగుణంగా సిబ్బంది, సౌకర్యాలను కూడా పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు సమర్పించారు. మహబూబ్ నగర్ జిల్లా లోని బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ ఎంతో చరిత్ర కలిగిన పాత మార్కెట్ యార్డ్ అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రసిద్ధి చెందిన ఐదు వ్యవసాయ మార్కెట్లలో ఇది కూడా ఒకటి అన్నారు. ఈ మార్కెట్ లో వ్యవసాయ ఉత్పత్తుల కు పలికే ధరలను రేడియో, టీవీ లలో ప్రసారం చేస్తారని, ఇక్కడ పలికే ధరలను బట్టి ఇతర మార్కెట్ లలో ధరలను నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. నానాటికీ అభివృద్ధి చెందుతున్న ఈ మార్కెట్ లో వరి ధాన్యం, వేరుశెనగ, కందులు, మొక్క జొన్న, రాగులు, ఆముదాలు, పొద్దు తిరుగుడు తదితర వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు జోరుగా సాగుతాయని, పత్తి అమ్మకాల్లో కూడా బాదేపల్లి మార్కెట్ తనదైన ప్రత్యేకతను చాటుకుంటోందని చెప్పారు. ఈ మార్కెట్ కు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా వ్యాపారులు రైతులు పెద్ద సంఖ్యలో వస్తారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా బాదేపల్లి మార్కెట్ కమిటీ ద్వారా చెప్పుకోదగ్గ స్థాయిలో ఆదాయం వస్తోందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతం స్పెషల్ గ్రేడ్ లో ఉన్న ఈ మార్కెట్ లో ఉన్న సిబ్బంది సౌకర్యాలు మార్కెట్ అవసరాలకు సరిపోవడం లేదని అభిప్రాయపడ్డారు. అందుకే వీలైనంత త్వరగా బాదేపల్లి మార్కెట్ కమిటీ స్థాయిని పెంచి తదనుగుణంగా సిబ్బంది సౌకర్యాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ను అనిరుధ్ రెడ్డి కోరారు.ఫోటో వార్త: తుమ్మల నాగేశ్వరరావు కు వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.

# సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన గిరిధర్ ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్, నవంబర్ 23 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గం లోని పలువురు లబ్ధిదారులకు సెట్విన్ ఛైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సీనియర్ నాయకులు సిద్దం ఉజ్వల్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు. జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ గెస్ట్ హౌస్ లో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ సిడిసి ఛైర్మన్ మహ్మద్ అబ్దుల్ ముబీన్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి, జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ ఛైర్మన్ గౌని శివకుమార్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్బర్, యూత్ కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ను దర్శించుకొన్నా హంపి పీఠాధిపతి శ్రీ విరూపాక్ష విద్యారణ్య స్వామి



**వేములవాడ, నవంబర్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న ఆలయంలో స్వామి వారిని ఆలయ అర్చకులు వేద ఉచ్చారణ లతో స్వస్తి స్వాగతించారు.స్వామి వారిని దర్శించుకున్న కళ్యాణమండపంలో స్వామి వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం పాదపూజ నిర్వహించగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి పాదపూజ చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు.రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి చే భూమి పూజ చేసినచోట హంపి పీఠాధిపతి శ్రీ విరుపాక్ష విద్యారణ్యా స్వామి వారు పూజ నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ విప్ కుటుంబ సమేతంగా స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.

# దళితులను మోసం చేసిందే బిఆర్ఎస్ పార్టీ..



**- దళిత బంధు ఆగిపోవడానికి కారణం కౌశిక్ రెడ్డి..**
**- గ్రామాలకు వెళితే ఆదరిస్తున్నారు తప్ప అడ్డుకోవడం లేదు**

**వీణవంక, నవంబర్ 23, (మన వార్త ప్రతినిధి) :** దళిత బంధు విషయంలో పూటకో మాట మాట్లాడే కౌశిక్ రెడ్డి ముందు తాను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్న అధికారులు జరి చేసిన ఉత్తర్వుల కాపీని మరోసారి చదవమని హితవు పలికారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.వీణవంక మండలం బొంతుపల్లి గ్రామములో వోడితల ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ చదువురాని వ్యక్తి చేసే పనులు అన్ని ఇలాగే ఉంటాయని ఎమ్మెల్యే చెప్తున్నట్టుగా ఆ కాపీ లో దళిత బంధు ఇవ్వమని, ఆపమని ఎక్కడాలేదని అందుకు సంబంధించిన డబ్బులకు వడ్డీ పడే విషయంలో సైబర్ క్రైమ్ నేరగాళ్లు దోచుకునే అవకాశం ఉన్నందున అలాంటి సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం అకౌంట్ లను పరిశీలించి స్టేటస్ కో మెయింటెన్ చేయమని మాత్రమే చెప్పారని తెలిపారు. రాజకీయ పబ్బం గడుపుకోవడానికి జూన్ లో వచ్చిన లెటర్ ను ఇప్పుడు వైరల్ చేస్తూ దళితులను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను కాదు ముందు కౌశిక్ రెడ్డిని హుజురాబాద్ నుంచి బహిష్కరించాలని, అసలు హుజరాబాద్ లో దళిత బంధు ఆగిపోవడానికి ప్రధానకారణం కౌశిక్ రెడ్డి అని మరోసారి తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వనందుకు, దళితబంధు ఇవ్వనందుకు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వనందుకు, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వనందుకు, నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వనందుకు గ్రామాల్లో తిరగనియ్యద్ధని అన్నారు.శనివారం రోజున వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో తొమ్మిది లక్షల 20వేల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు.పేద ప్రజలకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,మన ఊరు మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలకు,ప్రజలకు భరోసానిస్తూ గ్రామంలోని ప్రధాన సమస్యలను తెలుసుకుంటూ ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.అలాగే సమగ్ర కులగనన ద్వారా రాబోయే కాలంలో ప్రజలకు మరిన్ని మంచి కార్యక్రమాలు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని,ఈ సర్వే పట్ల అవగాహన లేని వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దీనిపై ఎలాంటి ఆందోళన చెదవలసిన అవసరం లేదని అన్నారు.వీణవంక మండలానికి సంబందించి ఇప్పటికే 78 లక్షల అభివృద్ధి నిధులు మంజూరుచేశామని,దానికి సంబందించి ప్రొసీడింగ్స్ కూడా వచ్చాయని రాబోయే కాలంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గజ్వేల్ లో ఘనంగా వరల్డ్ మ్యాజిక్ షో కార్యక్రమం



**గజ్వేల్ నవంబర్ 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శనివారం ప్రముఖ మెజీషియన్ అర్జున్ ఆధ్వర్యంలో వరల్డ్ మ్యాజిక్ షో నిర్వహించారు, గజ్వేల్ కృష్ణవేణి స్కూల్, డాన్ బాస్కో ప్రజ్ఞాపూర్, కుకునూర్ పల్లి వేద స్కూల్, జగదేవపూర్ అక్షర స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వరల్డ్ మ్యాజిక్ షోను వీక్షించి ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు, అన్ని రంగాల్లో రాణించాలని, చిన్ననాటి నుండి ఒక లక్ష్యం ఏర్పరచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు, చక్కని ప్రతిభ కనబరుస్తూ వరల్డ్ మ్యాజిక్ షో నిర్వహించిన అర్జున్ కు మైనార్టీ యువ నాయకుడు అజార్ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంటలో వింత చేప



**జగిత్యాల, నవంబర్ 23 (మన వార్త ప్రతినిధి)**
జగిత్యాల పట్టణంలోని చింత కుంట చెరువు లో చేపల వేటకు 100 మంది గంగ పుత్రులు వెళ్లగా అందులో చేపలు పట్టడానికి వెళ్లిన జగిత్యాల పట్టణం లోని తులసీ నగర్ కి చెందిన గంగ పుత్రుడు కల్లూరి నవీన్ కు సక్కరమౌత్ క్యాట్ ఫిష్ అనే అరుదైన చేప వలకు చిక్కడం జరిగింది.ఆ చేపని చేపల మార్కెట్లో కి అమ్మకానికి తీసుకొని రాగా చేపల కొనుగోలు చేయడానికి వచ్చిన వారు ఇలాంటి చేపను అరుదుగా చూడడం మొదలుపెట్టారు. వాస్తవానికి ఇవి ఎక్కువగా ఉష్ణ మండలంలోని మంచినీటి లో ఉంటాయని కల్లూరి నవీన్ వివరించడం జరిగింది దీనిని ఇంకా కామన్ ప్లేకో లేదా హైపో స్టోమస్ అని కూడా పిలుస్తూ ఉంటారట , ఈ అరుదైన చేపని చూడడానికి ప్రజలు చాలా ఆసక్తి చూపించారు.

# కిడ్నీలు చెడిపోయి మహిళ మృతి...



**శంకరపట్నం: నవంబర్ 23(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన రెడ్డి భూలక్ష్మి(50) రెండు కిడ్నీలు చెడిపోయి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.రాజాపూర్ గ్రామానికి చెందిన రెడ్డి భూలక్ష్మి కిడ్నీ సమస్యతో కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించగా అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ఆసుపత్రికి రెఫర్ చేశారు.కుటుంబ సభ్యులు హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేపిస్తున్నారు.శుక్రవారం అర్ధరాత్రి చికిత్స పొందుతూ.. రెడ్డి భూలక్ష్మి మృతి చెందింది. రెండు కిడ్నీలు చెడిపోయి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఆమె మృతి పట్ల గ్రామంలో విషాదం అలుముకుంది.కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.భూలక్ష్మి అంతక్రియలను శనివారం నిర్వహించారు.

# వైభవంగా శ్రీ సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలు..



**జమ్మికుంట, నవంబర్ 23( మన వార్త):**
భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 99వ జయంతి సందర్భంగా స్థానిక సాయి మందిర్ లో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 5 గంటలకు ఓంకారము, సుప్రభాతము,నగర సంకీర్తన తదనంతరం పతాకావిష్కరణ చేశారు. స్థానిక బస్టాండ్ లో సమీపంలో అల్పాహారం అందజేశారు. 10:30 గంటలకు రుద్ర పారాయణము,అభిషేకము, భజన హారతి తర్వాత, స్వామివారి అమృత ఆహారం అందజేశారు.స్వామి వారి జన్మదిన వేడుకల సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కార్మికులు 150 మందికి దుప్పట్లు, స్వామి వారి ప్రసాదం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు. కార్మికుల సేవలను గుర్తించి వారికి చిరు కానుకలను సత్య సాయి సంస్థ అందజేయడం చాలా అభినందనీయం అని కమిషనర్ పొగిడారు.సాయంత్రం కార్యక్రమాలలో భాగంగా సంగీత విభావరి, భజన, బాలవికాస్ పిల్లల చేత కూచిపూడి నృత్యాలు, డోలారోహణము మరియు స్వామివారి సందేశము, హారతి తదనంతరం ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ ,డాక్టర్ సత్యం సావిత్రి , చందా విశ్వనాథం పారిజాతం,మరియు గన్ను ఉపేందర్ శోభారాణి,భక్తులు పాల్గొన్నారు.

# 29న ప్రదర్శన బహిరంగ సభ జయప్రదం చేయండి



**-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను.. హుజూర్ నగర్ నవంబర్ 23 (మన వార్త)**
నవంబర్ 29. 30. డిసెంబర్ 1 తేదీల్లో సూర్యాపేట పట్టణంలో సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక సీఐటీయూ ఆఫీస్ వద్ద జరిగిన రైస్ మిల్ దినకూలీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణకై పోరాటాలలో నిలిచే పార్టీ సిపిఎం పార్టీ మాత్రమే అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి రానున్న కాలంలో పోరాటాలను ఉధృతం చేసేందుకు ఈ మహాసభ వేదిక కానున్నదని అన్నారు. అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు హామీలు అమలు చేయకుండా మాటలకే పరిమితమయ్యే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇంటి తిరపయ్య దినకూలి చింతల వెంకటమ్మ మోదాల గోపమ్మ నాగవెల్లి మంగ చంద్రకళ సైదమ్మ వేముల మహాలక్ష్మి పద్మ రమణ పిచ్చమ్మ సీతమ్మ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబరు 1న మాలల సింహ గర్జన



**లక్షెట్టిపేట ( మన వార్త రిపోర్టర్ మధు చారి)**
హాలో మాల చలో హైదరాబాద్ హాలోఅంటూ మండల కేంద్రములోని ముఖ్య నాయకులు లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావుపేట్ గ్రామంలో డిసెంబర్ 1న జరిగే మలల సింహ గర్జనకు అందరూ కలసి కట్టుగా రావాలని మన ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవాలి పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తొగరు కాంతయ్య, గరిసే రవీందర్, మాలెం చిన్నయ్య ,దొంత నర్సయ్య, దాసరి సురేష్, తోగారు రాజు, బైరం లింగయ్య, బైరం కృపాకర్, బబ్బేరి రామయ్య, దాసరి బాపు, బైరం పెద్ద యేసయ్య, బైరాం ప్రసాద్, భైరం దానెల్, దాసరి దినేష్ ,కొండ నవీన్, దాసరి దేవయ్య, కాపెరపు జయకర్, కదరి లచ్చన్న ,బైరం దినకర్ ,సురిమిల్ల ప్రశాంత్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమానికి శ్రీకారం..



**వీణవంక,నవంబర్ 23( మన వార్త ప్రతినిధి):**
గ్రామ సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని దాంట్లో భాగంగానే మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో తొమ్మిది లక్షల 20వేల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు.పేద ప్రజలకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,మన ఊరు మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలకు,ప్రజలకు భరోసానిస్తూ గ్రామంలోని ప్రధాన సమస్యలను తెలుసుకుంటూ ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.అలాగే సమగ్ర కులగనన ద్వారా రాబోయే కాలంలో ప్రజలకు మరిన్ని మంచి కార్యక్రమాలు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని,ఈ సర్వే పట్ల అవగాహన లేని వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దీనిపై ఎలాంటి ఆందోళన చెదవలసిన అవసరం లేదని అన్నారు.వీణవంక మండలానికి సంబందించి ఇప్పటికే 78 లక్షల అభివృద్ధి నిధులు మంజూరుచేశామని,దానికి సంబందించి ప్రొసీడింగ్స్ కూడా వచ్చాయని రాబోయే కాలంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల విజయంతో జగిత్యాల్లో బిజెపి నాయకుల సంబరాలు



**జగిత్యాల ,నవంబర్ 22 ( మన వార్త ప్రతినిధి)**
భారతీయ జనతా పార్టీ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా జగిత్యాలలో సంబరాలు అంబరాన్ని అంటాయి. భారతీయ జనతా పార్టీ జగిత్యాల ఇంచార్జి భోగ శ్రావణి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ తో పాటు, భారతీయ జనతా పార్టీ నాయకులు ఉన్నారు.

# అందరి ఆరోగ్యం కోసం ఐశ్వర్య రైస్ మొదలుపెట్టాం



**జగిత్యాల , నవంబర్ 23 (మన వార్త ప్రతినిధి)**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని నిజమాబాద్ రోడ్డు వాణి నగర్ చౌరస్తా లో, శుక్రవారం రోజు ప్రముఖ వ్యాపారవేత్త లింగ శివరాం కిషోర్ ఆరోగ్య ఐశ్వర్య రైస్, మరియు దంపుడు బియ్యం , దంపుడు బియ్యం తో తయారైన ఇడ్లీ రవ్వ, ఉప్మా రవ్వ, దంపుడు బియ్యంతో తయారైన వరి పిండి, బ్రౌన్ కలర్ లో ఉండే చక్కర, దంపుడు బిపిటి బియ్యం, దంపుడు జైశ్రీరామ్ బియ్యం, ఐశ్వర్య బెల్లం పౌడర్,మరెన్నో రకాల, ఉత్పత్తులను ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వారు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మన జగిత్యాల పట్టణంలో షోరూమ్ ప్రారంభించడం జరిగింది. ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధ్యక్షుడు సంతోష్ గారు షోరూం ప్రారంభించారు. కంపెనీ అధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ ఆరోగ్యం కోసం ఐశ్వర్య ఉత్పత్తులు వాడటం అలవాటు చేసుకోవాలని, అన్నారు. ప్రముఖ సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం మాట్లాడుతూ, బయట దొరికే బియ్యం దరకే ఐశ్వర్య బియ్యం దొరకడమే కాకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించి ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వారు నాణ్యమైన సరుకులు, రైస్ ఉత్పత్తులు అందిస్తున్నారని,అన్నారు. ఈ కార్యక్రమంలో లింగ శివరాం కిషోర్, ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధ్యక్షుడు సంతోష్, లింగ గంగాధర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నిందితుడు అరెస్ట్...



**ఇల్లంతకుంట నవంబర్: 23 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో గంజాయి రవాణా చేస్తున్నారని పక్కా సమాచారంతో ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ముస్కాన్ పేట గ్రామ శివారులో నిందితున్ని అదుపులకు తీసుకొని అతని వద్ద ఉన్న 110 గ్రాముల గంజాయి,ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు.నిందితుని వివరాలు తెలిపిన రూరల్ సీఐ.మొగిలి బెజ్జంకి మండలం గుండారం గ్రామానికి చెందిన మహమ్మద్ ఆల్ఫహాద్ అని అన్నారు.బెజ్జంకి మండలంలో ఉంటూ చికెన్ సెంటర్ లో పని చేసుకుంటూ వచ్చిన డబ్బులతో గంజాయి తాగుతూ జల్సాలు చేస్తూ అట్టి డబ్బులు సరిపడక గంజాయి త్రాగేవారికి అమ్మి ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని ఆలోచనతో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి గంజాయి కి అలవాటు పడిన వారికి అమ్మడానికి రాగ పక్కా సమాచారంతో పట్టుకున్న ఇల్లంతకుంట ఎస్సై.రూరల్ సీఐ మొగిలి మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా పాల్పడిన వారికి తగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే గంజాయి తాగే వారిని పట్టుకునేందుకు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లకి గంజాయి టెస్ట్ కిట్లు అందుబాటులోకి వచ్చాయని ప్రతి పోలీస్ స్టేషన్ లలో రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలోనే గంజాయి టెస్ట్ నిర్వహించి వాటికి బానిసై తాగే వారిని పట్టుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రజలు ఎవరైనా గంజాయి కి సంబంధించిన సమాచారం 100 డయల్ లేదా టాస్క్ఫోర్స్ సి.ఐ ఫోన్ నెంబర్ 87126 56392 కి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# ఘనంగా సత్యసాయిబాబా 99 వ జన్మదిన వేడుకలు-ముఖ్యఅతిథిగా జడ్జి సుగాల నారాయణ హాజరు



**జగిత్యాల , నవంబర్ 23( మన వార్త ప్రతినిధి)**
జిల్లా కేంద్రంలోని భగవాన్ శ్రీ సత్య సాయి బాబా మందిరంలో బాబా 99 వ జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా ఈరోజు టవర్ సర్కిల్ వద్ద అల్పాహారం పంపిణీ జరిగింది. అనంతరం మందిరంలో సామూహిక శ్రీ సత్య సాయి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా జడ్జి సుగాల నారాయణ హాజరయ్యారు. స్వామి పటానికి ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాల అనంతరం మహా అన్నదానం జరిగింది. ఈనాటి కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి కన్వీనర్ బట్టు రాజేందర్, మాట్లాడుతూ సత్య సాయి బాబా లీలలను కొనియాడారు. జడ్జి సుగాల నారాయణ గారు మాట్లాడుతూ సత్య సాయి బాబా అంటే నాకెంతో భక్తి ఉందని అన్నారు. ఈనాటి కార్యక్రమంలోబట్టు రాజేందర్, ఎర్ర సత్తయ్య, చిట్ మల్ల లక్ష్మీనారాయణ, అరవ పెల్లి ఆనంద్, రేపల్లె హరికృష్ణ, గుండ రాజశేఖర్, ఠాకూర్ నారాయణ సింగ్, గందె శ్రీకాంత్, సామ సునీల్, కాసం సాయికిరణ్, మామిడాల చంద్రయ్య, ఊటూరి శివకుమార్, డాక్టర్ సత్యనారాయణ మూర్తి, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సమరభేరి సభకు తరలి రండి రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ



**జగిత్యాల,నవంబర్ 23(మన వార్త ప్రతినిధి)**
జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ నెల తేది: 25-11-2024 సోమవారం రోజున ఉదయం రవీంద్రభారతి, హైదరాబాద్ లో జరిగే బిసి ల సమరభేరి కార్యక్రమానికి మన బిసి కులసంఘాల నాయకులు, బిసి సోదరులందరూ పెద్దఎత్తున తరలివచ్చి సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. ఇట్టి కార్యక్రమంలో కులగణన సర్వే పకడ్బందీగా చేపట్టి, బీసీలకు రిజర్వేషన్లు పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో సరైన ప్రాధాన్యం కల్పించాలని, సమాజంలో అంతరాలను రూపుమాపడానికి,బలహీనవర్గాలనుమరింతపైకితీసుకురావడానికి ఈ ప్రభుత్వాలు కృషి చేయాలని, ముఖ్యంగా పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు రాజకీయరంగాల్లో 50 శాతం రిజర్వేషన్లు పెంచాలని, దేశంలో అణగారిన కులాలను అణచివేసేదోరణికొనసాగుతుందని, అధికారంలో బీసీలకు వాటా ఇవ్వకపోవడమే దీనికి నిదర్శనమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా కేంద్రంలో బీసీ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడందురదృష్టకరమన్నారు. మహిళా బిల్లులో బీసీ మహిళల కోటా, ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో ఇప్పటికైనా అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా, సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, పట్టణాధ్యక్షుడు రాపర్తి రవి, మండలాధ్యక్షుడు గుంటి గంగారాం, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను విజయవంతం చెయ్యండి



**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..**

**హుజూర్ నగర్ నవంబర్ 23 (మన వార్త)**

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7 నాటికి సంవత్సరం పూర్తి చేసుకుని విజయవంతంగా రెండో సంవత్సరం లోకి అడిగిడుగుతున్నందున రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో బాగంగా ఈ నెల 24 అంటే రేపు ఆదివారం సాయంత్రం 5 గంటలకు హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లోనిర్వహించ తలపెట్టినాము. ఈ విజయోత్సవాల కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసేందుకు గాను ముగ్గురు సభ్యులతో కూడిన సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. హుజుర్ నగర్ మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, తన్నీరు మల్లికార్జున్ లు ఇందులో సభ్యులుగా ఉంటారు. కావున దీనినే ప్రత్యేక అహ్వానంగా భావించి రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలోప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయగోరుచున్నాము మీ కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ శాసనసభ్యులు నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి

## డ్రంకెన్ డ్రైవ్ కేసు లో 10 మందికి శిక్ష..



**-మద్యం మత్తులో వాహనాలు నడపకండి -వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ..**

**వేములవాడ, నవంబర్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ రూరల్ మండల పరిధిలో ఇటీవల డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన 10 మందికి జ్యూడిషల్ 1%ర్% క్లాస్ మేజిస్ట్రేట్ వేములవాడ కోర్ట్ శిక్ష విధించింది. కాగా 10 మందిలో ముగ్గురికి ఒక రోజు జైలు శిక్ష తో పాటు వెయ్యి రూపాయలు జరిమానా, మిగతా ఏడుగురికి ఒక్కొక్కరికి 1500/- రూపాయలు జరిమానా విధించటం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ ఎస్ ఐ మారుతీ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపకూడదు అని అది మీకు మరియు ఎదుటి వారికి ప్రమాదం అని, మీకు ప్రమాదం జరిగితే అది మీ కుటుంబం కి తీరని లోటు అని జరిమానా లు తాత్కాలికం అని మీలో మంచి ప్రవర్తన కోసమే అని, మార్పు మీలోనే జరగాలి అని కోరారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లాకార్యవర్గం ఎన్నిక




**-ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కొల్లూరి శ్రీనివాస్, దెబ్బేటి ప్రవీణ్, బూర్ల సందీవ్...**

**వేములవాడ నవంబర్ 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కొల్లూరి శ్రీనివాస్, దెబ్బేటి ప్రవీణ్, బూర్ల సందీప్ లను నియమిస్తూ శనివారం జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుస్సా దశరథం మాట్లాడుతూ ఆదివారం నిర్వహించనున్న ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథంకు, సభ్యులకు కొల్లూరి శ్రీనివాస్, దెబ్బేటి ప్రవీణ్, బూర్ల సందీప్ లు కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధిని అడ్డుకుంటున్నప్రతిపక్ష పార్టీలు



**గజ్వేల్ నవంబర్ 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకోవడం కోసం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన కొనసాగిస్తూ ప్రజల ఆదరణ పొందుతుంటే ప్రతిపక్షాలు చూసి ఎరువలేక రోజు కూడా రామ లేవనెత్తుతూ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్ ఊడెం శ్రీనివాస్ రెడ్డి జాకీర్ లు అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజా సంక్షేమ కోసం పాటుపడుతున్న ప్రజా పార్టీ అని గత ప్రభుత్వం కేవలం కమిషన్ల పనులు మాత్రం చేసి ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని గజ్వేల్ పట్టణంలో గత 15లుగా బస్టాండ్ లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని కోట్ల రూపాయలతో పట్టణ శివారులో నిర్మించారన్నారు సమీకృత మార్కెట్ చుట్టూ చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం పొందుతుంటే వారి పుట్టగొట్టిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి గీతారెడ్డి నిరుపేద పట్టణ ప్రజలకు 1200 మందికి ఇండ్ల పట్టాలు మంజూరు చేస్తే కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక పట్టాలు లాక్కున్నారన్నారు ముఖ్యమంత్రి హెూదాలో కేసీఆర్ గజ్వేల్ పట్టణానికి మొదటిసారి వచ్చినప్పుడు ఐదువేల ఇండ్లు కట్టిస్తామని చెప్పి మాట మాట తప్పారన్నారు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఇంద్ర పార్క్ కోట మైసమ్మ రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వకుండా మోసం చేయలేదా అని వారు ప్రశ్నించారు గత పాలకుల మోసపూరిత మాటలు నమ్మే మరోసారి అవకాశం ఇస్తే ఎమ్మెల్యేగా ఉ ండి నియోజకవర్గానికి ఒకసారి కూడా రాకుండా కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమిత అయ్యారని ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించి సమస్యలు తీర్చాలని వారు డిమాండ్ చేశారు.

## అయ్యప్ప స్వాములకు ఆది శ్రీనివాస్ అన్నదానం..



**-పూజలో పాల్గొని, స్వయంగా స్వాములకు వడ్డించిన ప్రభుత్వ విప్..**

**వేములవాడ, నవంబర్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్ లో సత్యం రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ బిల్డింగ్ లో అయ్యప్ప స్వామి అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు ఉచితంగా రోజు నిత్యాన్నదానం (బిక్షను) దాతల సహకారంతో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అయ్యప్ప స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వామి పూజలో పాల్గొని, స్వయంగా స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు వేములవాడ పట్టణంలో ఉచితంగా నిత్యాన్నదానం భిక్షను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని, సేవా కార్యక్రమాల్లో ముందున్న చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నాగురి మహేష్, కూరగాయల శ్రీశైలం, పిల్లి శ్రీనివాస్, తదితరులున్నారు.

## పాముల బాధ నుండి మమ్ముల్ని కాపాడండి సార్లు



**ఇల్లంతకుంట నవంబర్: 23 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని గాలిపల్లి ఉ న్నత పాటశాల మైదానంలో గత రెండు సంవత్సరాలుగా నర్సరీ నిర్వహిస్తున్నారు. నర్సరీ ఏర్పాటు చేయడం వల్ల చుట్టూ గడ్డి పెరిగి పాములు సంచారిస్తున్నయి పలుమార్లు క్లాస్ రూమ్ లోకి కూడ వచ్చాయి. సాయంత్రం ఉదయం సమయంలో యువకులు వ్యాయామానికి వచ్చినపుడు కూడ పాములు దర్శనం ఇస్తున్నాయి. కావున విద్యార్థులు పాఠశాలకు రావడానికి భయాందోళన చెందుతున్నారు దీనిపై గతంలో విద్యార్థుల భయం చూడలేక పాఠశాలకు విద్యార్థుల తల్లితండ్రులు ఈతరం యువజన సంఘం సభ్యులు వెళ్ళి చూడగా నర్సరీ చుట్టూ ఉన్న గడ్డి లో పాములు ఉండగా. జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ గ్రామ సెక్రెటరీలకు నర్సరీ తొలగించాలని వ్రాత పూర్వకంగా విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. గ్రామ సభలో కూడ ప్రజాప్రతినిధులకు అధికారులకు చెప్పడం జరిగిందన్నారు. ఎన్ని సార్లు విచారణ చేసినా కూడ అధికారులు ఇట్టి విషయాని పెడ చెవిన పెట్టడం ఎంత వరకు మంచిదో వారికే తెలియాలి గ్రామ ప్రజలు లేనిది మండల అధికారులు గ్రామ అధికారులు ఎక్కడి నుంచి వచ్చారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు విద్యార్థుల భాధలు పట్టించుకోని వారి అభిప్రాయాలను తీసుకోని అధికారులు ఎందుకని విద్యార్థులు ఈ పాఠశాల మానేస్తామని విద్యార్థులు తెలిపారు. గత 20 రోజుల క్రితం బిసి హాస్టల్ లో జరిగిన పాము కాటు సంఘటన మర్చిపోయారా. అధికారుల పిల్లలు మా గాలిపల్లి పాఠశాలలో చదివితే వారికి పాములు కనబడితే తెలుస్తుంది అని అన్నారు. పాముల భాధ భయం మళ్ళీ ఎదైన అవాంచనీయ సంఘటన జరిగితేనే మీకు చలనం వచ్చేలా వుంది. నర్సరీ తొలగించని ఏడల తమ పిల్లలను పాఠశాలకు పంపమని తల్లి తండ్రులు అంటున్నారు. ఇకనైనా విద్యార్థుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామస్థుల అభిప్రాయా సూచనల మేరకు తక్షణమే నర్సరీ పనులు నిలిపి వేయాలని గ్రామస్థులు. ఈతరం యువజన సంఘం సభ్యులు విద్యార్థుల తల్లదండ్రులు అధికారులను వేడుకుంటున్నారు.

## మహారాష్ట్రలో బిజెపి విజయంతోమిడ్జిల్ మండల కేంద్రంలో బాణసంచాలు పేల్చి సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు



**నవంబర్ 22 మన వార్త ప్రతినిధి**

యువమోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి మిడ్జిల్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు మహారాష్ట్ర లో బిజెపి భారీ విజయం సాధించడంతో టపాకాయలు కలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పల్లె తిరుపతి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ మోసపు వాగ్దానాలను, దుర్మార్గాలను తిప్పి కొట్టి మహారాష్ట్ర గొప్పగా అభివృద్ధి చెందాలంటే, రాష్ట్రం సురక్షితంగా, సుభిక్షంగా ఉండాలంటే భారతీయ జనతా పార్టీ నాయకత్వంతోనే సాధ్యమని భావించి గొప్ప మెజారిటీతో గెలిపించిన మహారాష్ట్ర ప్రజానీకానికి తెలంగాణ తరపున అభినందనలు తెలియజేస్తున్నాను. హిమాచల్ ప్రదేశ్ లో ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి చివరికి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్రాన్ని దివాల తీయించారు. గొప్పగా ఎదుగుతున్న కర్ణాటక రాష్ట్రంలో కూడా అనేక రకాల హామీలు ఇచ్చి మోసం చేసి కర్ణాటకను భ్రష్టు పట్టించి బిచ్చం ఎత్తుకునే పరిస్థితికి తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆరు గ్యారెంటీలు 66 హామీలు ఇచ్చి అందులో ఒకటో రెండో అమలు చేసి దేశమంతా కూడా హామీలు అమలు చేసే పార్టీ అని పేపర్లో యాడ్స్ ఇచ్చి ప్రజలను వంచించే ప్రయత్నం చేశారు. రేవంత్ రెడ్డి వారి నాయకులు మహారాష్ట్ర పోయి ప్రచారం చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని భావించి, మహారాష్ట్ర ప్రజలు తమ చైతన్యాన్ని, లౌక్యాన్ని చూపించి భారతీయ జనతా పార్టీని గొప్ప మెజారిటీతోగెలిపించారు. సమాజాన్ని చీల్చి దేశాన్ని అగౌరపరిచి.. పదవి కోసం, అవసరాల కోసం అడ్డదారులు తొక్కే పద్ధతి మానుకోవాలని, ఇప్పటికైనా భూమి మీదకు వచ్చి నిజమెంటో చెప్పుకునే ప్రయత్నం చేయాలని కాంగ్రెస్ నేతలకుసూచిస్తున్నాను. ఇచ్చిన హామీలు అమలు చేసి ప్రజల ప్రేమను పొందే ప్రయత్నం చేయి తప్ప మోసంతో దగాతో ఎక్కువ రోజులు నడపలేవు. మహారాష్ట్ర ఎన్నికలను ఒక గుణపాఠంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తున్నాను. దేశం సురక్షితంగా, సుభిక్షంగా, ప్రశాంతంగా, ప్రపంచ చిత్రపటం మీద గొప్పగా ఎదిగే దేశం గా నిలవాలంటే భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ నాయక్ సీనియర్ నాయకుడు వెంకటేశ్వర రెడ్డి నాయకులు రమేష్ గౌడ్, బాలు ,పట్నం జంగయ్య, విష్ణు, సతీష్, జంగయ్య, వడ్డె శేఖర్, సురేష్, కుమారస్వామి, దేవేందర్ ,రాము అరవింద్ యాదయ్య,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రూ.23 కోట్ల కేంద్ర నిధులతో గంభీరావుపేటలో అభివృద్ధి పనులు ప్రారంభం



**,గంభీరావుపేట నవంబర్ 23 మన వార్త ప్రతినిధి**

**-కాంగ్రెస్ సైతం బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోందన్న బండి సంజయ్ ...**

**-తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలకు ఖర్చు చేస్తున్నారని మండిపాటు...**

**-హామీల అమలులో మొండి చేయి చూపుతున్నారని ధ్వజం...**

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండలంలో రూ. 23 కోట్ల కేంద్ర నిధులతో అభివృద్ధి పనులను శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా లింగన్నపేట నుండి కోరుట్లపేట వరకు నిర్మించిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. అట్లాగే గంభీరావుపేట నుండి మల్లారెడ్డిపేటకు వెళ్లే దారిలో రూ. 8.30 కోట్ల కేంద్ర నిధులతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని సైతం కేంద్ర మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గంభీరావుపేట లోని ఎల్లమ్మ దేవాలయం వద్ద బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ తోవలో నడుస్తోంది. రాజకీయ వైషమ్యాలు సృష్టించి అభివృద్ధి జరగకుండా చేస్తోంది. కేంద్రంతో వైరం పెట్టుకుంటోంది. పేరు ప్రఖ్యాతుల కోసం మొండి పట్టుకు పోయి షో పొలిటిక్స్ చేస్తోంది. ఇది మంచి పద్దతి కాదు. మితిమీరి విమర్శలు చేసి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేయొద్దని కోరుతున్నా. తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల ఎన్నికల కోసం ఖర్చు పెట్టడం ఏ మాత్రం మంచి పద్ధతి కాదు. గతంలో కేసీఆర్ తెలంగాణ డబ్బును పంజాబ్, కర్నాటక రాష్ట్రాల్లో ఖర్చు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం తెలంగాణ సొమ్మును మహారాష్ట్ర ఎన్నికల్లో ఖర్చు చేసింది. ఇక్కడ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మొండి చేయి చూపింది. మహారాష్ట్ర ప్రజలు వాస్తవాలు గమనించారు. కాంగ్రెస్ ను ఓడించి బీజేపీకి పట్టం కట్టారు. అక్కడ వార్ వన్ సైడ్ అయ్యింది. జార్ఖండ్ లో టఫ్ ఫైట్ నడుస్తోంది. ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీజేపీ మెజారిటీ సీట్లు సాధించింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆమోదం తెలిపారు. ప్రతి ఒక్క పార్టీ రాజకీయ వైషమ్యాలను పక్కనపెట్టి తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నా.

## లెదర్ ఇండస్ట్రియల్ పార్క్‌ను పున ప్రారంభించాలిదళితుల కుటుంబాలకు న్యాయం చేయాలి



**నవంబర్ 23 మనవార్త ప్రతినిధి**

డాక్టర్ కొంగలి శ్రీకాంత్అడ్వకేట్ జడ్చెర్ల అసెంబ్లీ జడ్చర్ల నియోజకవర్గంలో పోలపల్లి లో ఉన్న లెదర్ ఇండస్ట్రియల్ పార్కును దళిత సామాజిక ప్రజల కోసం పునః ప్రారంభించాలని కేంద్ర మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి మెమొంద్రా ఇచ్చి వివరించడం జరిగింది. కిషన్ రెడ్డి స్పందిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు పాలమూరు జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక లేక ద్వారా దీని విషయంపై సమగ్ర సమాచారం తెలుసుకొని దళితుల కుటుంబాలకు అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మర్చ రాష్ట్ర నాయకులు శంకర్. నిర్మల్. శ్యామ్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డిజిపి చేతుల మీదుగా రుద్రంగి ఎస్సై సిరిసిల్ల అశోక్ కు 3 రివార్డ్ లు



**వేములవాడ, నవంబర్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి ఎస్సై సిరిసిల్ల అశోక్ కు గంజాయి కేసులలో ఉత్తమ ఇన్వెస్టిగేషన్ మరియు 2020 సం. లో మరిపెడ పోలీసు స్టేషన్ నందు వివిధ కేసులలో గంజాయి ని పట్టుకొని నిందితులను అరెస్టు చేయటం జరిగింది, ఆ కేసులలో 3 కేసులు 2024 సం. లో నిందితులకు శిక్ష పడినందున రాష్ట్ర . జితేందర్ చేతుల మీదుగా శనివారం నాడు హైదరాబాద్ డీజీపీ కార్యాలయం నందు 3 ప్రశంస పత్రాలు, మరియు నగదు రివార్డ్ ను పొందినారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు ఘనంగావేడుకలు




**నవంబర్ 23 మన వార్తా ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని లయన్స్ భవనంలో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ మరియు కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నమాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం.సూర్యలత మిల్ కార్మిక అధ్యక్షులు %ు% కౌన్సిలర్ సూర్యప్రకాష్ రావు.మాజీ వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ , కౌన్సిలర్ భావన్ల మధు, కల్వకుర్తి మండల నాయకులు బన్నె శ్రీధర్ , ముత్యాల రమేశ్, నరేష్, విష్ణు పట్టణ నాయకులూ ఖదీర్, కాదర్,సాయి,పార్టీ మండల జనరల్ సెక్రెటరీ డొక్క లింగం , కల్వకుర్తి మండలం బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్ , మండల బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు దరమోని గణేష్, యువ నాయకులు బీజీనేపల్లి బాలరాజు, వట్టేపు గణేష్, పెరుమాళ్ కృష్ణ,మునుగాసెట్టి విష్ణు, స్వేరోస్ నాయకులు శ్రీధర్ గోవింద్. ఊరుకొండ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ,ఫౌండేషన్ సభ్యులు అశ్విన్ కుమార్, చందు, శ్రీకాంత్ , రాము , భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన ప్రజా రగ్ జోల్ యాత్ర కరపత్రాలు ఆవిష్కరించిన
## భీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 23 (మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం హెూలీ తండా గ్రామంలో సేవాలాల్ సేన మండల ప్రధాన కార్యదర్శి మాలోత రాజు నాయక్ అధ్యక్షతన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రం ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కోట్టి వెంకటేశ్వర్లు గారి చేతుల మీదుగా ప్రజా రగ్ జోళ్ యాత్రకరపత్రంఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతగా నిర్వహించే .ప్రజా రగ్ జోళ్ యాత్ర తొమ్మిది జిల్లాలలో చేపట్టడం జరిగింది అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం సేవాఘడ్ సేవాలాల్ మహారాజ్ మందిరం నుండి డిసెంబర్ 8వ తారీఖున మొదలుకానుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న చుట్టుపక్కల తండాల నుండి ముఖ్యంగా టేకులపల్లి మండలం కొత్త తండా గ్రామం నుండి తండా బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోర్యారు, మా పార్టీ పూర్తి సహకారాలు ఉంటాయని తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్భేషాద్రి వినోద్, మాజీ సర్పంచ్ కోరం చంద్రశేఖర్, తాడూరి రజాక్, రాజవరపు మురళి, సేవలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్,సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి భూక్యా శ్రీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిలావుడియా వెంకటేష్ నాయక్,జిల్లా ప్రచార కార్యదర్శి జర్పల లాలు నాయక్, నునావత్ శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**,గంభీరావుపేట నవంబర్ 23 మన వార్త ప్రతినిధి**
రాజరాజేశ్వరరావు కాలనీకి చెందిన చల్ల రమేష్ తండ్రి రాజయ్య వయసు 33 సంవత్సరాలు నిన్నటి రోజున తేదీ 22.11.2024 రోజున రాత్రి 10 గంటల సమయంలో పొలం దగ్గరికి వెళ్లి వస్తానని ఇంటి నుండి తన బైక్ పై వెళ్లినాడు పొలం నుండి రాత్రి అందాల 11 గంటల ప్రాంతంలో ఇంటికి వస్తుండగా అతని గ్రామంలోని దుర్గమ్మ గుడి వద్దకు రాగానే ఎదురుగా సిరిసిల్ల వైపు నుండి బిక్కునూరు గ్రామానికి చెందిన సందీప్ అతడు తన బైకును %దీచీశీ ంం15జుజు%2807 దానిని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి జిల్లా రమేష్ కు టక్కరి ఇవ్వగా చల్ల రమేష్ కు తనకు గాయమై అక్కడికక్కడే చనిపోయినాడు మృతుని భార్య చెల్ల రజిత దరఖాస్తుపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది అని ఎల్ శ్రీకాంత్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గంభీరావుపేట పోలీస్ స్టేషన్ తెలిపినారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఇల్లంతకుంట నవంబర్: 23 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామానికి చెందిన సావనపల్లి స్వామి. పదోతరగతి వరకు తమతో కలిసి చదువుకొని అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి స్నేహితులు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు.స్వామి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కోహెడ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి 2008 బ్యాచ్లో చదువుకున్నారు.స్వామికి వివాహమై ఇద్దరు ఆడపిల్లలు కాగా గత కొంతకాలంగా స్వామి కిడ్నీ సంబంధిత వ్యాధితో పోరాడి మృతి చెందాడన్న విషయం తెలుసుకొని. స్వామి మరణ వార్త స్నేహితులను కల్చివేయగా తమ చిన్ననాటి మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని భావించిన మిత్రులు ఆర్థిక సాయం అందించి మొత్తంగా. 1,44,000. లక్ష నలభై నాలుగువేల రూపాయలు జమ చేసి ఇద్దరు పిల్లల పేరు మీద సుకన్య సమృద్ధి యోజన ఖాతాలో. 1,20,000 లక్ష ఇరవై వేల రూపాయలు జమ చేశారు. మిగిలిన 20. ఇరవై వేల రూపాయలు మరియు నిత్యవసర వస్తువులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో తమ చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచిన మిత్రులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు. తమ్మిడి అనిల్, మొదుంపల్లి శ్రావణ్,పారం విష్ణు,యాదగిరి,మారుతి,పర్శరాం. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకం



**-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు: బెజ్జంకి అనిల్ మాదిగ..**

**శంకరపట్నం:నవంబర్ 23 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
దేశంలో అత్యధిక ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు రిజర్వేషన్లు కల్పించడకుండా సామాజిక న్యాయానికి విరుద్ధంగా వ్యవహరించిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ మండల సమీక్ష సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కనుకుంట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెజ్జంకి అనిల్ మాదిగ హాజరై మాట్లాడారు. 1965 లోనే ఎస్సీ రిజర్వేషన్లు ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు అందడం లేదని,కనుక ఎస్సీ వర్గీకరణ చేయాలని లోకూర్ కమిటీ కాంగ్రెస్ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తే దాని చెత్తబుట్టలో పడేసి సామాజిక న్యాయాన్ని అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని అన్నారు. మాదిగలు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే పది ఏళ్ళు దేశంలో అధికారంలో ఉండి కూడా పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికి సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలే చేసుకోవచ్చని తీర్పు ఇస్తే ఆ తీర్పును కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ డీ ఎన్ ఏ లోనే సామాజిక న్యాయ వ్యతిరేకత ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలో ముందుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటిస్తే కాంగ్రెస్ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసి ఎస్సీ వర్గీకరణ మీద ముందుకు వెళ్లకుండా రేవంత్ రెడ్డిని నియంత్రించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మాలలను నెత్తి మీదకు ఎత్తుకొని మాదిగ జాతిని తన పాదాల కింద అణచివేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ మాత్రం నిజాయితీ ఉన్నా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకువచ్చి సామాజిక న్యాయం పట్ల తన చిత్తశుద్ధిని చాటుకోవాలని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయనంత వరకు కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం గురించి చెప్పే ఊకదంపుడు ఉపన్యాసాలను ప్రజలు నమ్మరు అని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణను అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి మండల,గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కనకం అంజిబాబు మాదిగ,ఎమ్మెస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబలా మధునయ్య మాదిగ,ఆడెపు నర్సయ్య మాదిగ,రామగిరి భూమయ్య మాదిగ ఆడెపు రవి మాదిగ ఆడెపు భిక్షపతి మాదిగ పర్లపెల్లి తిరుపతి మాదిగ ఆడెపు శ్రీనివాస్ మాదిగ కండే మాహేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ విజయంతో కాంగ్రెస్ కు పునర్ వైభవం



**-జారండ్ లో రెండోసారి ఇండియా కూటమి విజయం హర్షనీయం,**
**-ప్రియాంక గాంధీకి ప్రత్యేక అభినందనలు..**
**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు..**
**కరీంనగర్, నవంబర్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వాయనాడ్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ అఖండ మెజార్టీతో విజయం సాధించడంతో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం రాబోతున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ప్రియాంక గాంధీ భారీ విజయం వైపుగా దూసుకెళ్తున్నందుకు ఆమెకు రాజేందర్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ జార?ండ్ రాష్ట్రంలో రెండోసారి ఇండియా కూటమి అధికారంలోకి రావడం హర్షనీయమని పేర్కొన్నారు. అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేసి ఇండియా కూటమిని గెలిపించారని తెలిపారు. ఇండియా కుటుంబంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మి ఓట్లు వేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ కరిష్మా వల్లే జార?ండ్లో ఇండియా కూటమి విజయం సాధించిందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమిని అంగీకరిస్తున్నామని, మహారాష్ట్రలో లాడ్లీ బెహనాతో పాటూ అన్నీ స్కీమ్ లు తూచ్ అనకుండా తూచా తప్పకుండా అమలు చేయాలని ఎన్డీఏ పక్షాలను కోరారు. కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ఓటమికి గల కారణాలపై సమీక్షించుకుంటామని పేర్కొ న్నారు. గ్రౌండ్ లెవెల్ లో మరింత కష్టపడి పనిచేసి తిరిగి మహారాష్ట్రలో ప్రజల ఆమోదం పొందుతామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని మోడీ ఓడిపోవడం ఖాయమని, తిరిగి కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో ఓటమిపై పార్టీ అధిష్టానం సమీక్షిస్తుందని, అందుకు గల కారణాలను విశ్లేషించి పార్టీ పునర్వైభవానికి ప్రత్యేక కృషి చేస్తుందని చెప్పారు. గ్రౌండ్ లెవెల్ నుంచి పార్టీని బలోపేతం చేసే అంశాలపై అధిష్టానం చర్యలు తీసుకుంటుందని, ఇందుకోసం నాయకులు, కార్యకర్తలను సంసిద్ధులు చేస్తుందని పేర్కొన్నారు. తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో బరిలో దిగిన ప్రియాంక గాంధీ వాయనాడు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి దాదాపు 3 లక్షల పైగా మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఇది దేశ రాజకీయాలనే కీలక మలుపు తిప్పబోతుందని, కాంగ్రెస్ పార్టీలోనే పెద్ద ఎత్తున జోష్ నింపబోతున్నదని ఆనంద వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి నూకలు చెల్లినట్లేనని, రోజురోజుకు ఆదానీ అవినీతి వ్యవహారం, ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుండడం వల్ల ప్రధాని మోదీ ప్రజల్లో పలుచన అవుతున్నారని ఆరోపించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఆదానీ అవినీతి వ్యవహారాల వల్ల అంతర్జాతీయంగా దేశానికే చెడ్డ పేరు వస్తుందని, ఆదానీని ప్రధాని వెనకేసుకు రావడం సరైంది కాదని పేర్కొన్నారు. దీనిపై గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తుందని, తద్వారా కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడుతామని రాజేందర్ రావు పేర్కొన్నారు.

## విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెంపుకు కృషి చేయాలిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**,గంభీరావుపేట నవంబర్ 23 మనవార్త ప్రతినిధి**
**-విధ్యా బోధనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి..**
**-విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి..**
**-విద్యాలయాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ ,సందీప్ కుమార్..**
ప్రభుత్వ పాఠశాలలో, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెంపుకు కృషి చేయాలనీ ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండల కేంద్రం లోని కే.జీ. టు పీ.జీ మరియు దమ్మన్నపేట లోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ శనీవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు అంశాల పై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వారి సందేహాలు నివృత్తి చేశారు. పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థుల హాజరు పై ఆరా తీశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ అంశాల్లో నిష్ణాతులను చేయాలని సూచించారు. అనంతరం విద్యాలయం ఆవరణలో పరిశుభ్రత పనులు పరిశీలించారు. అనంతరం కిచెన్ లోకి వెళ్లి, కూరగాయలు, పండ్లు ఇతర పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పలు కూరగాయలు, పండ్ల నాణ్యత లను పరిశిలించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్ళారు. ఉపాధ్యాయురాలు పాఠాలు బోధిస్తుండగా పరిశీలించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రాజన్న సిరిసిల్ల జారీ చేయనైనది.

## కష్టానికి ఫలితమే మార్కెట్ కమిటీడైరెక్టర్ గానియామకం



**నవంబర్ 23 మన వార్త ప్రతినిధి**
ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ వ్యవసాయ కమిటీ నూతన డైరెక్టర్ గా తలకొండపల్లి గ్రామానికి చెందిన అజీమ్ ను నియమించారు ఈ సందర్భంగా అజీమ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి రావడానికి ముఖ్య కారకులైన సిడబ్ల్యుసి ప్రత్యేకఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డి కి రుణపడి ఉంటానని ఆయన నమ్మకాన్ని వమ్ము చేయనిని కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఎంతోమంది ఎన్నో ప్రలోభాలకు గురిచేసిన లొంగకుండా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పాటుపడనని ఇతర పార్టీలు తనను ఎన్నో ప్రలోభాలకు గురిచేసిన వారికి లొంగకుండా ఒకే పార్టీ ఒకే జెండా అనే నినాదంతో ఒకే పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పాటుపడాడని నాపై నమ్మకంతో మార్కెట్ కమిటీ డైరెక్టర్గా అవకాశం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి కి మరియు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## బియ్యం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**శంకరపట్నం:నవంబర్ 23 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** ఇటీవల మరణించిన బాధిత కుటుంబానికి బియ్యం అందజేసి అండగా నిలిచారు కాంగ్రెస్ నాయకులు. శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన మేకల ఐలమ్మ ఇటీవల మరణించగా శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అడితం కుమార్, గండికోట రవి,అడితం మహేందర్ ఉన్నారు.

## శవ రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం కేటీఆర్



**నవంబర్ 23 మన వార్తా ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుఅచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలి

అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు ముఖ్యమంత్రి కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదు.మాజీ సర్పంచ్ ఆత్మహత్య కు గ్రామంలో ఆయన ఇంటిలోకి రోడ్ లేకుండా చేసారని ఆరోపణలు చేయడం పూర్తి అవాస్తవం.గ్రామస్తుల కోరిక మేరకు ప్రభుత్వ స్థలంలో పశు వుల ఆసుపత్రి నిర్మాణం చేశారు.ఆయన ఇంటికి దారి కూడా వదిలేశారు. అయిన కూడా వివాదం లేపుతున్నారువాస్తవాలు చెప్పినా కూడా ఈ రోజు కేటీఆర్ మళ్ళీ అదే విషయాన్ని ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగాఖండిస్తున్నాము.కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఇంటికి దారి లేనట్టు కేటీఆర్ నిరూపిస్తే తాను ఇలాంటి శిక్షకైనా రాజీనామాకు సిద్ధంగా ఉన్నమాజీ సర్పంచ్ ఇంటికి దారి ఉన్నట్టు నిరూపిస్తా కేటీఆర్ సిద్ధమా.కేవలం రాజకీయ లబ్ధికోసం కేటీఆర్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా కేటీఆర్ చేస్తున్న కేటిఆర్ కు ప్రజలే బుద్ధి చెపుతారు.ఇప్పటికైనా కేటిఆర్ రాజకీయ లబ్ది కోసం అవాస్తవాలు ప్రచారం చేయడం.గ్రామంలో వివాదాలు లేపడం మానేయ్యాలి.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్ బాల్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమ్మికుంట బిజేపి సంబరాలు



**జమ్మికుంట, నవంబర్ 23( మన వార్త):**
మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలలో బీజేపీ/ఎన్ డి ఏ ఘన విజయం సాధించిన సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి,సీట్లు పంపిణి చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ మల్లేష్ మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయాన్ని ఇచ్చిన మహారాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరిగి ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి పలైందని, కాంగ్రెస్ 420 హామీలు ఎవరు నమ్మలేదు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పి బీజేపీ /ఎన్డీఏ కి పట్టం కట్టారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు కాంగ్రెస్ పార్టీనీ నమ్మే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్ ,కోరే రవీందర్,పల్లపు రవి ,కైలాష్ కోటి గణేష్, కొలకాని రాజు, మోతే స్వామి, ఇటికాల స్వరూప ,తూడి రవిచంద్ర రెడ్డి, మోడెం రాజు, రావుల శ్రీనివాస్ ,గిరవేణి విజేందర్, బూరుగుపల్లి రామ్, రాచపల్లి ప్రశాంత్ ,గర్రెపల్లి నిరుపా రాణి, శివర్తి అఖిల్ ,పొనగంటి రవికుమార్ ,పుల్లూరి ప్రశాంత్, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్ ,వేముల జగన్, శ్రీవర్తి ప్రవీణ్ ,కేశ స్వరూప ,ముకుంద సుధాకర్ ,విజిగిరి రవీందర్, కొండపర్తి ప్రవీణ్ ,కన్నెబోయిన బద్రి, మంతిని అశోక్ ,మాదాడి సమిరెడ్డి, ఆవంచ వెంకటేష్ , యాంసాని సమ్మయ్య, వీణవంక శివ, బొజ్జ శరత్ ,రాంపల్లి రజిత, పుట్ట తిరుమల, చింతల శోభ, పుట్ట రాణి, నేదురి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ చంద్రమోహన్ – డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జితేందర్



**జగదేవ పూర్. నవంబర్ 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)** గంజాయి మరకత ద్రవ్యాన్ని మత్తుపదార్థాలని అరికట్టడానికి జగదేవ్పూర్ ఎస్సై చంద్రమోహన్ ఆధ్వర్యంలో కఠిన తరహా నిబంధనలు అమలు చేస్తూ ఇటీవల పోలీస్ స్టేషన్ పరిధిలోని గంజాయి కేసులో 10 సంవత్సరాల జైలు శిక్ష విధించినందుకుగాను తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ టీ జి ఎన్ ఏ బి డైరెక్టర్ సందీప్ శాండిల్య ఏ డి ఎల్ డి జి ఎల్ అండ్ ఓ మహేష్ భగవత్ ల చేతుల మీదుగా రెండు రివార్డులను జగదేపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చంద్రమోహన్ ను అభినందించి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రమోహన్ ఎస్ఐ మాట్లాడుతూ ఈ రివార్డులు నాపైన మరింత నమ్మకాన్ని బాధ్యతలను పెంచాలని పోలీస్ అంటే సమాజ రక్షకులుగా ప్రత్యేకించి మహిళల రక్షణ కొరకు రాత్రింబవళ్లు తేడా లేకుండా సేవలందిస్తామని రాష్ట్ర డిజిపి గారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని సహకరించిన పోలీస్ స్టేషన్ బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కొడంగల్ లో ఫార్మసిటీ కాదు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ స్టేట్ఇంచార్జి,భాస్కర్ చారి,నవంబర్23 మనవార్త.**
కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలో యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఇండస్ట్రియల్ కారిడార్‌ను ప్రతిపాదించినట్టు చెప్పారు. కొడంగల్ నియోజకవర్గం లగచర్ల ఘటనపై సీపీఐ, సీపీఎం, ఎంసీపీఐ(యు), ఆర్ఎస్పీ, సీపీఐ తదితర పార్టీల నాయకుల ప్రతినిధి బృందం సీఎం గారిని సచివాలయంలో కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధికి చేపడుతున్న ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదన్న విషయాన్ని గుర్తుచేశారు.కొడంగల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి తన బాధ్యత అని, సొంత నియోజకవర్గ ప్రజలకు మేలు చేయాలన్నదే తన సంకల్పమని చెప్పారు. సొంత నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనం చేయడమే తప్ప ఎవరికీ నష్టం కలిగించడం లేదని చెప్పారు. ఉపాధికి అవకాశాలు పెంచే దిశగా ఇండస్ట్రియల్ కారిడార్‌లో కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. భూ సేకరణ విషయంలో పరిహారం పెంచాలన్న అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం,జూలకంటి రంగారెడ్డితో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగుల పాఠశాలలో సత్య సాయి జయంతి వేడుకలు..



**జమ్మికుంట, నవంబర్ 23( మన వార్త):**
భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 99 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ తహసిల్దార్ రమేష్ బాబు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి స్వామివారికి హారతి సమర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ దివ్యంగ పిల్లలు దైవంతో సమానమని ఈ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి పేరెంట్స్ కమిటీ ప్రెసిడెంట్ సూత్రపు బుచ్చి రాములు ను అభినందించారు. పేరెంట్స్ కమిటీ కి పాఠశాల సిబ్బందికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆశ్రమానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయిలో జరిగిన ఆటలపోటీలలో గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులకు మెడల్స్ ను, బహుమతులను ప్రధానం చేశారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత..

**జమ్మికుంట, నవంబర్ 23( మన వార్త):**
అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల ను పట్టుకున్నట్లు సీఐ వరంగంటి రవి తెలిపారు. జమ్మికుంటలో పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ దామోదర్, హెడ్ కానిస్టేబుల్ సంపత్ లు పెట్రోలింగ్ చేస్తుండగా కూరగాయల మార్కెట్ దగ్గర రెండు ఇసుక ట్రాక్టర్లు ను పట్టుకొని విచారించగా వాటికి సంబందించిన అనుమతి పేపర్లు లేనందున అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించి విలాసాగర్ గ్రానికి చెందిన అడగానీ యాదగిరి,గరిగంటి రాజు లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## టాలీవుడ్ లో కొత్త ట్రెండ్ స్టార్ట్ చేసిన రామ్ చరణ్, బాలయ్య

## అమెరికాలో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్లు..




సినిమా ఇండస్ట్రీలో కొత్త ట్రెండ్ మొదలైంది. ట్రైలర్ లాంచ్, ఆడియో రిలీజ్ ఈవెంట్లు పక్క రాష్ట్రాల్లో చేస్తుంటే, కొందరు మేకర్స్ ఏకంగా ప్రీ రిలీజ్ ఈవెంట్లు అమెరికా దేశంలో ప్లాన్ చేస్తున్నారు.దీంతో ఇండస్ట్రీలో నయా ట్రెండ్ స్టార్ట్ అయ్యిందని చెప్పవచ్చు.నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం ప్రముఖ డైరెక్టర్ బాబీ కొల్లి డైరెక్ట్ చేస్తున్న డాకు మహారాజ్ సినిమాలో హీరోగా నటిస్తున్నాడు. ఇటీవలే ఈ సినిమా టీజర్ రిలీజ్ కాగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో హీరోయిన్లుగా ప్రగ్యా జైస్వాల్, శ్రద్దా శ్రీనాథ్, చాందిని చౌదరి తదితరులు నటిస్తున్నారు. ఈ సినిమాని ప్రముఖ సినీ నిర్మాత సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తుండగా ప్రమయూఖ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నాడు.అయితే ఈ సినిమాని మేకర్స్ వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ప్రమోషన్స్ షురూ చేశారు. అయితే డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ని అమెరికాలో గ్రాండ్ గా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇందులోభాగంగా జనవరి 4న అమెరికాలోని డల్లాస్ ప్రాంతంలో సాయంత్రం 6:00 గంటలకి నిర్వహించబోతున్నట్లు సోషల్ మీడియాలో అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. దీంతో బాలయ్య యూఎస్ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.